ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ గురువారం | 10 ఏప్రిల్ 2025 | ■ 12 పేజీలు

## ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దుదాం

- ప్రతీ ఒక్కరికి సంపూర్ణ పోషకాహారం అందాలి
- అందరూ సమష్టిగా కృషి చేయాలి..
- పోషణ్ పక్షం పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షి షా

12



# నయా బాస్.. నయా.. పోలీసింగ్





- ఎస్పీ అఖిల్ మహాజన్ మార్క్
- అక్రమార్కులపై ఎస్పీ కొరడా
- ఆన్‌లైన్ మోసాలు, బెట్టింగ్‌పై ఫోకస్
- అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు
- 'మెసేజ్ యువర్ ఎస్పీ'కి శ్రీకారం
- సమస్యలపై సంప్రదించాల్సిన

వాట్సాప్ నంబర్ 8712659973

ఆదిలాబాద్ జిల్లాలో పోలీస్ నయాబాస్ నయా పోలీసింగ్‌కు శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. తన మార్క్ పోలీసింగ్ అమలుకు శ్రీకారం చుట్టారు. బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచే తనదైన శైలిలో పోలీసింగ్ అమలు చేస్తున్నారు. జిల్లా పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. గంజాయి రవాణా, విక్రయాలతో పాటు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కొరఢా ఝుళిపించేలా అధికారులకు ఆదేశాలిస్తున్నారు. పోలీస్ బాస్ ఆదేశాలు ఇలా వచ్చాయో లేదో అధికారులు, సిబ్బంది అదే పనిలో నిమగ్నమై ఇప్పటికే కేసులు నమోదు చేస్తున్నారు. తాజాగా ప్రజలకు మరింత చేరువకావాలని ఉద్దేశ్యంతో పారదర్శకంగా సేవలందించేందుకు మేసేజ్ యువర్ ఎస్పీ పేరుతో నూతన కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు ఎస్పీ అఖిల్ మహాజన్.

వివరాలు 6లో

5



# సన్నబియ్యం పేదలకు వరం

- సన్న బియ్యం ఎలా ఉన్నాయి.. అన్నం రుచికరంగా ఉందా అని అడిగి తెలుసుకున్న కలెక్టర్
- లబ్ధిదారులు సన్న బియ్యంను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లాలో 9 రోజుల్లో 70శాతం పంపిణీ
- తలమడుగు మండలం ఝురి గ్రామంలో లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్ రాజర్షి షా..

సన్నబియ్యం పంపిణీతో పేద ప్రజలకు లబ్ది చేకూరుతుందని, ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం తలమడుగు మండలం ఝురి గ్రామంలో రేషన్ షాప్ ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం సన్న బియ్యం లబ్ధిదారుడు పెందుర్ యాదవ్ రావ్, కౌసల్య బాయి ఇంట్లో కుటుంబ సభ్యులతో కలసి కలెక్టర్ భోజనం చేశారు. కుటుంబ సభ్యులను సన్న బియ్యం బియ్యం ఎలా ఉన్నాయి, అన్నం రుచికరంగా ఉందా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## నకిలీ బీటీ పత్తి.. విత్తనాల పట్టివేత

6లో

- నకిలీ విత్తనాల విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం



## వదంతులు నమ్మొద్దు

- కాసిపేట ప్రాంతంలో పులి అడుగుజాడలు లేవు
- లక్షెట్టిపేట అటవీ రేంజ్ పరిధిలో పెద్దపులి సంచరిస్తున్నట్లు గుర్తించిన అటవీ శాఖ అధికారులు
- కనిపిస్తే సమాచారం ఇవ్వాలి-2లో



## పోరాటయోధుడు రాంజీ గోండు

- గిరిజనుల అభివృద్ధికి కేంద్రం కృషి
- రాంజీ గోండు వర్ధంతి వేడుకల్లో ఎంపీ నగేశ్

భారత స్వాతంత్రోద్యమంలో అందరినీ ఐక్యం చేసి పోరాడిన యోధుడు రాంజీ గోండు అని ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం రాంజీగోండు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. రాంజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి పోరాడిన ఘనత రాంజీ గోండుకు దక్కుతుందన్నారు. రాంజీతో పాటు మరో వెయ్యి మంది వీరులను ఒకే మర్రి చెట్టుకు ఉరితీసిన చారిత్రక సంఘటనకు నిర్మల్ వేదిక అయిందన్నారు. అలాంటి వీరుడి చరిత్రను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని విమర్శించారు.

వివరాలు 7లో



## బాసర ఆర్జీయూకేటీకి ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ సెంటర్

- రూ.15 లక్షల చెక్కు అందించిన గవర్నర్ జిష్ణుదేవ్



## ట్రిపుల్ ఐటీలో 41 మంది కాంట్రాక్టు అధ్యాపకుల రాజీనామా



## విహారయాత్రలో విషాదం

- ఛత్తీస్‌గఢ్‌లో జలపాతంలో నీటమునిగి నస్పూర్ వాసి మృతి



## విద్యార్థులకు నాణ్యమైన
# ఏకరూప దుస్తులు అందించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ - మహిళా సమాఖ్య సభ్యులతో అవగాహన సమావేశం**

**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు జూన్ మాసం మొదటి వారంలోగా పాఠశాలలకు కేటాయించిన మేరకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, విద్యాశాఖ సమన్వయకర్త చౌదరిలతో కలిసి మండల విద్యాధికారులు, ఎ.పి.ఎం.లు, జిల్లా సమాఖ్య, మెప్మా సభ్యులతో ఏకరూప దుస్తుల తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల, ప్రహారీగోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని, మే నెల 20వ తేదీ లోగా దుస్తులు సిద్ధం చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు సంబంధించి దుస్తుల తయారీ కొరకు కొలతలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ కొరకు మహిళా స్వయం సహాయక సంఘాలకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగా వచ్చే విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థులకు ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని, కొన్ని ప్రాంతాలలో కుట్టు మిషన్లను కూడా అందించడం జరిగిందని, ఈ మేరకు సంఘాల సభ్యులు దుస్తుల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఒక జత దుస్తులకు 75 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మందమర్రి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద పెట్రోల్ బంక్ ఏర్పాటు కొరకు అవకాశం కల్పించడం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతం అయినందున ఆసక్తి గల షెడ్యూల్డ్ తెగలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పనులు పూర్తి అయి ఎం.బి. రికార్డులు సమర్పించిన వాటికి బిల్లులు చెల్లించడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న ప్రాంతాలలో పనులను త్వరగా పూర్తి చేసి రికార్డులు సమర్పించాలని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు హైదరాబాద్లో అందించిన శిక్షణకు సంబంధించిన ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## పేదలకు వరం..ఇందిరమ్మ ఇల్లు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
పేదలకు వరం ఇందిరమ్మ ఇల్లు అని మాజీ జెడ్పిటిసి రుద్రభట్ల సంతోష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ అన్నారు. బుధవారం వేమనపల్లి మండలంలోని కల్లంపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. పేదల ముఖాలో చిరునవ్వులు చూడటమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. ఇండ్ల నిర్మాణ పనులు చురుగ్గా పూర్తిచేయలని అధికారులకు ఆదేశించినారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగేలా చూడాలని ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రతి ఒక్క పేదవాడికి సొంత ఇల్లు నిర్మించుకునేల చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో భీమనపల్లి ఎంపీడీవో కుమారస్వామి, ఎంపీఓ శ్రీనివాసరెడ్డి, వేమనపల్లి కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, ముజ్జు, రాజన్న, రమేష్, శ్రీనివాస్, మధుసూదన్ పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి

**ఇచ్చోడ, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు కోరారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై బుధవారం ఇచ్చోడ మండలం నవేగాం గ్రామంలో ఎంపీడీవో లక్ష్మణ్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలు మంజూరైన వారు వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు అవసరమైన సహకారాన్ని గృహ నిర్మాణశాఖ అందిస్తున్నదని తెలిపారు. నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో ఆపేసిన వారు



తిరిగి ప్రారంభించాలని కోరారు. గతంలో బిల్లులు సకాలంలో విడుదల కాక ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఉండదన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం బిల్లులను చెల్లిస్తున్నదని తెలిపారు. మండల అధికారులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలి



**ఆదిలాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను రూ. 50 పెంచడాన్ని నిరసిస్తూ సీపీఎం స్థానిక కేఆర్కె కాలనీలో గ్యాసు బండలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లా డుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ధరలు పెంచుతూ పేదలు, మధ్యతరగతి ప్రజల నడ్డివిరుస్తుందని పేర్కొన్నారు. కార్పొరేట్ బడావ్యాపారుల కోసం తాపత్రయ పడే బీజేపీ ప్రభుత్వానికి పేదల గురించి పట్టడం లేదని అన్నారు. గ్యాస్ సబ్సిడీ సైతం తొల గించిందని ఆరోపించారు. ఇప్పటికే నిత్యా వసరధరలు పెరిగి సామాన్యులు బతకడమే కష్టంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు మంజుల, ఆశన్న, నగేష్, అరఫా బేగం, మహేశ్వరీ, రేఖ, రుక్సానా, అనసూయ, రాములు తదితరులు పాల్గొన్నారు.



## వదంతులు నమ్మొద్దు

- కాసిపేట ప్రాంతంలో పులి అడుగుజాడలు లేవు
- లక్షెట్టిపేట అటవీ రేంజ్ పరిధిలో పెద్దపులి సంచరిస్తున్నట్లు గుర్తించిన అటవీ అధికారులు
- పులి కదలికలు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి..

**బెల్లంపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
గత కొద్ది రోజుల క్రితం బెల్లంపల్లి పరిసర అటవీ ప్రాంతంలో సంచరించి ప్రజలను భయాందోళనకు గురి చేసిన పులి మళ్లీ కాసిపేట అడవుల్లో సంచరిస్తున్నట్లు వస్తున్న వదంతులతో మళ్లీ భయానక వాతావరణం నెలకొంది. బెల్లంపల్లి బుగ్గ అటవీ ప్రాంతంతో పాటు కాసిపేట మండలంలోని దుబ్బ గూడెం, బుగ్గ గూడెం, కొత్త వరిపేట, దేవాపూర్ ప్రాంతాల్లో సంచరించి 12 రోజుల పాటు ప్రజలను, అటవీ అధికారులను పెద్దపులి కంటి మీద కునుకు లేకుండా చేసింది. బుగ్గ అటవీ ప్రాంతం నుంచి మాదారం బీట్ మీదుగా రేపల్లెవాడ, చంద్రవెల్లి, ఎల్లారం, దుగ్నేపల్లి ప్రాంతాలను దాటుకుని కుష్ణపల్లి ఫారెస్ట్ రేంజ్ లోకి వెళ్ళిపోయింది. అక్కడి నుండి భీమారం, చెన్నూర్ ప్రాంతానికి మకాం వేసిన పెద్దపులి రెండు నెలల కాలంలో మళ్ళీ కాసిపేట మండలంలోని గోండుగూడెం వద్ద రోడ్డు దాటుతుండగా కార్మికులు, పలువురు రైతులు చూసినట్లు వెలువడుతున్న వదంతులు ఈ ప్రాంతంలో ఆందోళనను రేకెత్తిస్తోంది. కొంత కాలంగా పెద్దపులితోపాటు చిరుత సంచారం కూడా కాసిపేట మండల అడవుల్లో ఉన్నట్లు తెలుస్తుంది. ఇదే క్రమంలో రెండు నెలల కిందట పెద్దపులి సంచరించడం, చిరుత పులి పశువుల, మేకల మందలపై దాడి చేయడం వాటి ఉనికిని స్పష్టం చేసింది. పెద్దపులి భయం నుండి ఇప్పుడిప్పుడే చేరుకుంటున్న కాసిపేట, బెల్లంపల్లి, తాండూర్ మండలాల ప్రజలను తాజా వదంతులు మళ్లీ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ విషయమై ముత్యంపల్లి డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్‌ను వివరణ కోరగా వదంతులు వాస్తవం కాదన్నారు. దీనిపై తాము ఎప్పటికప్పుడు నిఘా పెట్టి సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు. కాసిపేట పరిసర ప్రాంతాల్లో పెద్దపులి అడుగుజాడలు ఎక్కడ కనిపించలేదని ప్రస్తుతం లక్షెట్టిపేట అటవీ రేంజ్ పరిధిలో పెద్దపులి సంచరిస్తున్నట్లు గుర్తించామన్నారు. పులి సంచరించినట్లు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

## ఇది పెండ్లి పత్రిక కాదు..!
# బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రిక..!!



**ఇచ్చోడ, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలోని ముఖరా (కే) గ్రామస్తులు ఏది సంచలనమే. పచ్చదనం పరిశుభ్రత, పన్నుల చెల్లింపు ఇలా అనేక విషయాల్లో ముందుంటూ ఆదర్శంగా నిలుస్తుంటారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా వారు చేస్తున్న ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నది. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తప్పకుండ రావాలని ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ, బట్టలు పంచుతూ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రికను మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 27న 25 ఏళ్ల గులాబీ పండుగకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చెయ్యాలన్నారు. తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బీఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్లీ తెలంగాణ బాగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.


25 సంవత్సరాల అడుగుపెడుతున్న TRS BRS పార్టీ
రజతోత్సవ సభకు BRS కుటుంబ సభ్యులకు

ఆహ్వాన పత్రం

తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారి అధ్యక్షతన 27-04-2025 ఆదివారం రోజున B.R.S. పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ బహిరంగ సభ ఎల్కతుర్తి వరంగల్‌లో ఉంది. కావున మన ఇంటి పార్టీ T.R.S. పార్టీ B.R.S. పార్టీ 25 సంవత్సరాలు రజతోత్సవ సభకు అందరు రావాలని, ఎల్కతుర్తి వరంగల్ సభకు ప్రతి ఒక్కరు వచ్చి బి.ఆర్.ఎస్. పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కొరుతు, మా ఆహ్వానాని మన్నించి ప్రతి ఒక B.R.S. సభ్యులు రజతోత్సవ సభకు రావాలని మీకు ఆహ్వాన పత్రిక పంపుచున్నాము.

ఆహ్వానించువారు:
గాడ్గే మీనాక్షీ సుభాష్, సర్పంచ్
గ్రా॥ ముఖరా (కే), మం॥ ఇచ్చోడ,
బోథ్ నియోజకవర్గం, జిల్లా ఆదిలాబాద్.

# భారత రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం

## పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్



**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని అవమానపరుస్తూ మోడీ పాలనా సాగిస్తోందని రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే లక్ష్యంతో భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టిందని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిలు అన్నారు. బుధవారం పట్టణంలోని అంగడి బజార్‌లోని మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవడంతో పాటు డాక్టర్ అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి, దేశవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమాన పరిచిన బిజెపి పార్లమెంట్‌ను నియంతృత్వ శైలిలో నిర్వహిస్తుందని వారు విమర్శించారు. పార్లమెంట్ లో రాహుల్ గాంధీకి మాట్లాడే హక్కును బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటోందని వారు మండిపడ్డారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు, రాజ్యాంగానికి నష్టం కలిగించే కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికే ఈ పాదయాత్ర చేపట్టామని వారు స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని, ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టినట్టు వారు స్పష్టం చేశారు. అంగడి బజార్ నుండి ప్రారంభమైన యాత్ర వివిధ కాలనీల గుండా రామన్ కాలనీ కాలనీ వరకు కొన సాగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణలు మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని వారు స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగం రద్దుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టిందని వారు స్పష్టం చేశారు. గ్రామ పొలిమేర్లలో ప్రారంభమైన యాత్ర గ్రామం మీదుగా ఆదిల్‌పేట వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాం చందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ నీలయ్య, మాజీ గ్రామ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య పాల్గొన్నారు.

**రాజ్యాంగం జోలికి రావొద్దు..**

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం క్యాతన్‌పల్లి పురపాలకం 5వ వార్డు అమరవాది గ్రామంలో జైబాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన గ్రామంలో పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి బీజేపీ ప్రభుత్వంతో ముప్పు వాట్టిల్లే అవకాశముందని, కమల నాయకులు కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని తను అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంజన్ కుమార్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.





### జవాబుపత్రాల మూల్యాంకనం

# పారదర్శకంగా చేపట్టాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

10వ తరగతి పరీక్షల సంబంధిత జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల కార్మల్ కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్షా కేంద్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి మూల్యాంకనం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించాలని, ఎలాంటి పక్షపాతం చూపకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో 10వ తరగతి పునాది వంటిదని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావుతో కలిసి 163జి జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# సదర్మాట్ సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు



**కడెం, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

సదర్మాట్ ఆయకట్టు కింది రైతులకు సాగునీటిని ఇవ్వాలని డిమాండ్ చేస్తు ఆయకట్టు కింది రైతులు బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నిర్మల్-మంచిర్యాల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మండలంలోని లింగాపూర్, మల్లన్నపేట, ఎలగడప, దిల్దార్‌నగర్, మాసాయిపేట, నచ్చన్ఎల్లాపూర్, పెత్తార్పు, మద్దిపడగ, లక్ష్మీసాగర్, సారంగపూర్ గ్రామాలకు చెందిన దాదాపు 300కు పైగా మంది రైతులు రాస్తారోకో నిర్వహించారు . రైతులు మాట్లాడుతూ జనవరి 2న అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులతో సమావేశం నిర్వహించి, రైతులకు పంట చివరి వరకు సాగునీటిని అందిస్తామని, నిరభ్యతంరంగా పంటలు సాగు చేసుకోవాలని హామీ ఇవ్వడంతో ఇంట్లో బంగారం తాకట్టు పెట్టి పంటలు సాగు చేశామని అన్నారు. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు వేశాక, వారబంధి పద్ధతిన నీటిని అందిస్తామని అధికారులు వారబంధి పద్ధతిని అమలు చేశారు. వారబంధి పద్ధతిలోనైన పంటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్న తమకు మీకు ఇచ్చిన గడువు ముగిసిందని, ఏప్రిల్ 9న కాలువను మూసివేస్తామన్న అధికారులు పది రోజుల ముందుగానే కాలువను మూసివేశారని వాపోయారు. పంటలు చివరి దశలో ఉండగా, నీటి విడుదలను నిలిపివేస్తే తమ పరిస్థితి ఏమిటని రైతులు ప్రశ్నించారు. వరిసాగుకు ఇంకా దాదాపు మూడు నుంచి నాలుగు తడులు కావాల్సి ఉంటుందని, ఈ సమయంలో నీటి విడుదల నిలిపివేస్తే రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందని అన్నారు. మే 10వ తేదీ వరకు నీటిని అందించాలని, లేని పక్షంలో అందోళనను విరమించేది లేదని స్పష్టం చేశారు. పరిస్థితి తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను విరమించే ప్రయత్నం చేశారు. తహసీల్దార్, కలెక్టర్ ఇక్కడికి వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఊరుకునేది లేదని భీష్మించారు. కడెం ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రభాకర్‌కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న తహసీల్దార్ రైతులతో మాట్లాడి, సదర్మాట్ అయకట్టు అధికారులతో మాట్లాడారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వారితో ఫోన్‌లో మాట్లాడారు. రైతుల సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని, ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సరికాదని అనడంతో మీరు అందుబాటులో ఉండడం లేదని, నియోజకవర్గ కేంద్రం ఖానాపూర్ అయినప్పటికీ ఉట్నూర్‌కే పరిమితం అయ్యారని ఆరోపించారు. వెంటనే అధికారులతో మాట్లాడి పంటలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే నచ్చచెప్పినా రైతులు వినక తాము కలెక్టర్ వచ్చే వరకు రాస్తారోకో చేస్తామని బైటాయించారు. చివరకు అధికారుల హామీతో రాస్తారోకో విరమించారు.

# పోషన్ పఖ్వాడా పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

చిన్నారులు, గర్భిణిలలో రక్త హీనతను నియంత్రించేందుకు పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి పోషన్ పఖ్వాడా (పోషణపక్షం) కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 8 నుంచి 22 వరకు జిల్లాలో పోషన్ పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహార లోపంపై విస్తృత అవగాహనా కలిగేలా ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి, ఏసిడిపిఓ నాగలక్ష్మి, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఎం.సి.ఎచ్ వైద్యులు సరోజ, జిల్లా సమన్వయకర్త నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి పరామర్శ

**సారంగాపూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

మండలంలోని యాకార్పెల్లి గ్రామానికి చెందిన కల్లూరు భారతి(70) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నిర్మల్ ఇంచార్జీ రామ్ కిసాన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ లు బుధవారం మృతురాలి కుమారుడైన వెంకట్‌ను పరామర్శించి మృతికిగల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం తెలిపారు. జీవన్ రావు,రామి రెడ్డి,దేవి శంకర్, లక్ష్మీనారాయణ గౌడ్, లక్ష్మణ్, గణేష్, సతీష్ ఉన్నారు.





## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**ఇచ్చోడ, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
వేసవి కాలం దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాలలో నీటి ఎద్దడి నివారణ కోసం అన్ని చర్యలను తీసుకున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. ఇందులో భాగంగానే బుధవారం మండలంలోని నవేగామ్ గ్రామంలో పర్యటించి చేతి పంపులను పరిశీలించారు. త్రాగు నీరు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎక్కడైనా తాగునీరు సమస్య ఉన్నట్లయితే వెంటనే స్థానికంగా ఉన్న అధికారులకు తెలియజేయాలన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

## రోడ్ల పక్కన మట్టి వేయాలి



**తాండూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
తాండూర్ మండలంలోని కిష్టంపేట, తంగళ్ళపల్లి గ్రామాలలో చేపడుతున్న సీసీ రోడ్లకు ఇరువైపులా మట్టి వేయాలని కోరుతూ టీడీపీ నాయకులు దాసరి శ్రీనివాస్ బుధవారం ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. సీసీ రోడ్లను పూర్తి చేసి మట్టి వేయకపోవడంతో వాహనాలు వెళ్ళలేని పరిస్థితి తలెత్తుతుందని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో పూర్తి చేసిన రోడ్లకు ఇరువైపులా మట్టిని వేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజలు అధికంగా నివసిస్తున్న ప్రాంతాలలో కూడా నూతనంగా సీసీ రోడ్లను చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.

## రాజ్యాంగ రక్షణకు పాటుపడాలి

**సారంగాపూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
కేంద్రంలో బీజేపీ పార్టీ ప్రజా వ్యతిరేక విధాలను అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాధి అన్నారు బుదవారం సారంగాపూర్ మండల కేంద్రంతో పాటు అడెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు,జై బీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మహాత్మ గాంధీ,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగాడుతూ బిజెపి అనుసరిస్తున్న వైఖరినీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. జై బాపు జై బీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్వర్, కిసాన్‌సెల్ వర్కింగ్ ప్రసిడెంట్ పోతారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ముత్యం రెడ్డి, నారాయణ, వెంకటరమణారెడ్డి, నవీన్, భూమారెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి మధుకర్,సత్యం,సత్యపాల్ రెడ్డి, రాము, సురేందర్, భోజన్న, సలీం పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఎ హెచ్‌సిలలో వసతులు, మరమ్మతులు, ఇతర సామగ్రికి సంబంధించిన వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పిఎచ్‌సిలో పరిశుభ్రత ఉండాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న సదుపాయాలను సమీక్షించి, అవసరమైన మరమ్మతులు చేయాలని ఆయా శాఖాధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు, ప్రసూతి సంభందిత సౌకర్యాలు అందుబాటులో ఉంచేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లైటింగ్, తాగు నీరు, పెయింటింగ్, ఫ్యాన్లు, వర్షాకాలంలో రూఫ్ లీకేజీ, మరమ్మత్తులు, మరుగుదొడ్లు, తదితర అవసరమగు సదుపాయాల వివరాలను లిఖితపూర్వకంగా అందజేయాలన్నారు. వైద్య చికిత్సల సమయంలో రోగులను అసౌకర్యానికి గురికాకుండా తక్షణం అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్‌ఓ రాజేందర్, ఈఈ పీఆర్ శంకరయ్య, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, అధికారులు పాల్గొన్నారు.

## 'ఊరికి వెళ్దాం బస్తీకి పోదాం'



**బెల్లంపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ఊరికి వెళ్దాం బస్తీకి పోదాం అనే కార్యక్రమాలను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. బుధవారం బిజెపి ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా తాండూరు మండలంలో బిజెపి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామానికి బిజెపి గురించి, నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని అన్నారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో బిజెపి కార్యకర్తలు గ్రామ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, మండల అధ్యక్షులు భరత్ కుమార్, సీనియర్ నాయకులు తుకారాం, మహీధర గౌడ్, సురేష్, మల్లేష్, పుట్ట కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్‌కు స్థలం కేటాయింపు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి గ్రామ పంచాయితీలోని సర్వే నెంబర్ 64లో 30 గుంటల భూమిని బుధవారం రెవెన్యూ అధికారులు విద్యుత్ అధికారులకు అప్పగించారు. గ్రామంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడానికి స్థలం అవసరం ఉండగా విద్యుత్ శాఖ వినతి మేరకు ఈ స్థలాన్ని కేటాయించినట్లు తహశీల్దార్ జ్యోత్స్న తెలిపారు. అయితే గ్రామ శివారులోని ఈ భూమిపై తలెత్తిన వివాదం పరిష్కారమైంది. రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వేలో 30 గుంటల భూమి ప్రభుత్వానిదని తేలిపోయింది. సర్వేలో 30 గుంటల భూమి ప్రభుత్వందని తేలిపోయిందని తహసీల్దార్ జ్యోత్స్న తెలిపారు. ఆ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు.





## వరి కోత సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**జన్నారం, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
యాసంగి వరి కోత సమయంలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని, మండలంలోనికవ్వాల్ సెక్టార్ ఎఇఓ అక్రమ్ అన్నారు. బుధవారం కవ్వాల్ సెక్టార్ పరిధిలోని రైతుల పంట పొలాలకు వెళ్లి పంట కోత పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్వెస్టర్ ఫ్యాన్ స్పీడ్ 18 నుండి 19 ఆర్‌పిఎం ఉండేలా చూడాలని హార్వెస్టర్ డ్రైవర్లకు, రైతులకు సూచించారు. పరిపక్వమైన వరి పంటను కోయాలని ముందే పక్వం కానీ వరి పంటను కోయటం వలన తాలు తప్ప అధికంగా వచ్చి కొనుగులు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడుతారన్నారు. అలాగే వడ్లను తమ పొలాల వద్ద ఆరబెట్టి తాలు తప్ప లేకుండా ఆంబెట్టి 17 శాతం కంటే తక్కువ తేమ శాతం ఉన్న ఎఏక్యు వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు రమేష్, రాజన్న, కామెర బక్కన్న, హర్వెస్టర్ డ్రైవర్లు సత్తన్న తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎంల భద్రతకు చర్యలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. బుధవారం నెల వారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాం, రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాం వద్ద పటిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వారా 24 గంటల పాటు పర్యవేక్షిస్తున్నామన్నారు. బందోబస్తు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట ఎన్నికల పర్యవేక్షకులున్నారు.

## మహనీయుల జయంతి పోస్టర్ల ఆవిష్కరణ



**జన్నారం, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ఈనెల 12న జన్నారం మండల కేంద్రంలోని ఆర్‌ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను బుధవారం ఖానాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ బుక్య జాన్సన్ నాయక్ ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలకు రావాలని జాన్సన్ నాయకులు నేతకాని మహార్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాయిని ప్రసాద్ నేత మాట్లాడుతూ, ఈ మహనీయుల ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలను ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ, కులమతాలకు అతీతంగా అందరూ అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలన్నారు. ఏప్రిల్ నెలలో భారతదేశ సమాజాన్ని అత్యంత ప్రభావితం చేసిన మహనీయుల జయంతి వేడుకలు ఉండడం, వారందరి జయంతులను ఒకే వేదిక మీదిగా నిర్వహిస్తూ చేస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జాడి గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఒల్లాల నర్సా గౌడ్, జంగం సంతోష్, నేతకాని కుల సంఘం రాష్ట్ర నాయకులు ప్రభుదాస్, ఎస్‌సిటి సంస్థ సభ్యులు మంతెన వెంకటేష్, సతీష్, వినోద్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకంతో పేదలకు చేయూత

**గుడిహత్నూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని ఏఐసీసీ సభ్యులు డాక్టర్ నరేష్ జాదవ్, కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పారమెంట్ ఇంచార్జ్ సుగుణ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో అదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండలం తోషం గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు పోగుల మమత శంకర్ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు సన్న బియ్యం పథకంపై వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. సన్న బియ్యం పథకంలో పేదలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షహీద్, ఆరిఫ్ ఖాన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, మహిళ నాయకురాలు అనసూయ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.





# సన్నబియ్యం పేదలకు వరం

## ప్రజల నుంచి విశేష స్పందన - లబ్ధిదారుడి ఇంట్లో సన్న బియ్యం భోజనం చేసిన కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

సన్నబియ్యం పంపిణీతో పేద ప్రజలకు లబ్ది చేకూరుతుందని, ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం తలమడుగు మండలం ఝరి గ్రామంలో రేషన్ షాప్ ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సన్న బియ్యం లబ్ధిదారు పెందుర్ యాదవ్‌రావ్, కౌసల్య బాయి ఇంటిలో కుటుంబ సభ్యులతో కలసి కలెక్టర్ భోజనం చేశారు. కుటుంబ సభ్యులను కలెక్టర్ సన్న బియ్యం గురించి బియ్యం ఎలా ఉన్నాయి, అన్నం రుచికరంగా ఉందా అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం పంపిణీతో తమ కుటుంబం ఎంతో సంతోషంగా ఉందని, అన్నం రుచికరంగా ఉందని, బియ్యం చాలా బాగున్నాయని లబ్ధిదారుడు తెలిపారు. కడుపునిండా భోజ నం చేస్తున్నామని, సన్న బియ్యం లభించడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులు బాటు కలుగుతుందన్నారు. ఈ పథకాన్ని అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 356 రేషన్ షాపులకుగాను 6 లక్షల 32 వేల రేష న్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 1వ తేదిన ప్రారంభించి ఈ రోజు వరకు ఇప్పటి వరకు తొమ్మిది రోజులలో 70 శాతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 4,127 మెట్రిక్ టన్నుల బియ్యం, అదనంగా కొత్తగా 14,322 మంది చేరడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీపై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వాజిద్, సివిల్ సప్లై మేనేజర్ సుధా, తహసీల్దార్ రాజ్‌మోహన్, డిఆర్డీఓ రవిందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**వాటరైడ్ యాత్ర మొబైల్ వాహనం ప్రారంభం..**

అనంతరం గ్రామంలో కృషి యోజన వాటర్ షెడ్ యాత్ర మొబైల్ వాహనాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వాటర్ షెడ్ యాత్ర జిల్లాలో నార్నూర్, తలమడుగు మండలాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వాన నీటిని సంరక్షిస్తూ భూగర్భ జలాలను పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో రవీందర్, తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల పాల్గొన్నారు.





## వెడ్మ ఫౌండేషన్ ద్వారా
# రూ.10వేల ఆర్థిక సాయం

**ఇంద్రవెల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన అందారే అరవింద్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌ను కలిశారు. స్పందించిన ఎమ్మెల్యే అరవింద్‌కు తనవంతుగా ఫౌండేషన్ తరుపున 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి అంకాలజీ డాక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్యులను ఆదేశించారు.

# ఆకలి తీర్చడం అభినందనీయం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

నిరుపేదల ఆకలి తీర్చడం అభినందనీయమని ముంబైకి చెందిన నరేష్ అన్నారు. బుధవారం పేదలు, యాచకులు, చిరువ్యాపారులు, బాటసారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో 329వ సారి పట్టణంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. జనత సేవా సమితి అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.

# కొనుగోలు సమయంలో ఇబ్బంది లేకుండా చూడాలి

**చెన్నూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కేంద్రాలకు వచ్చిన వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. చెన్నూరులో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రాల్లో వేసవి అయినందున ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, నీడ తదితర వసతులను కల్పించాలని కోరారు. కొనుగోలుకు అవసరమైన సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. ప్రతి కేంద్రంలో కనీసం 25 టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని,



కొనుగోళ్లకు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, పౌరా సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకళ, డీఆర్డీవో కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# 25ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం



## బీఆర్ఎస్ నాయకుడు భూక్య జాన్సన్ నాయక్

**ఖానాపూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్రం ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ కార్యకర్త ప్రతి ఒక్కరు సైనికుల్లా కదం తొక్కాలని టిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ పిలుపునిచ్చారు. ఈనెల 27వ తేదీన చలో వరంగల్ పార్టీ పిలుపు మేరకు, బుధవారం ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఆ పార్టీ సన్నాహక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అన్ని మండలాల నుంచి ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వరంగల్ వెళ్లడానికి అన్ని మండలాల నాయకులకు జాన్సన్ నాయక్ దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలను ప్రజలను సమన్వయపరచుకుని గులాబీ దండులా కదలాలని రాష్ట్ర మొత్తం కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. 15 నెలల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు ప్రజలు గుర్తించారని రాష్ట్రం క్షేమంగా ఉండాలంటే టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో అన్ని మండలాల మాజీ జెడ్పిటిసిలు రాము, జానుబాయ్, చంద్రశేఖర్, జయవంత్ పాల్గొన్నారు.



## వ్యవసాయ విస్తరణ
# ఐక్యవేదిక డైరీ ఆవిష్కరణ

**బెజ్జూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ వ్యవసాయ విస్తరణ ఐక్యవేదిక నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను బుధవారం తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్యవేదిక డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయంలో సూచనలు సలహాలు ఇస్తూ రైతులు ఆర్థిక అభివృద్ధికి కీలక పాత్ర పోషించాలన్నారు. అనంతరం అధికార ప్రతినిధి ఈదులపల్లి రవితేజను చాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, ఆదర్శ రైతు సంక్షేమ సంఘ అధ్యక్షులు లింగయ్య, తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్య వేదిక సంఘం అధ్యక్షుడు రాజకుమార్, సెక్రటరీ కల్యాణి,అధికార ప్రతినిధి రవితేజ, ఏఈఓలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

ఎమ్మార్పీఎస్ బెల్లంపల్లి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షునిగా రాసకొండ శ్రీనివాస్ మాదిగ బుధ వారం ఎన్నికయ్యారు. బెల్లంపల్లి పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రామగిరి మహేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో ఉపాధ్యక్షులుగా రమేష్, రాజేశ్వరి, అధికార ప్రతినిధిగా తోటపల్లి ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, కార్యదర్శి గా మధునయ్య, శేఖర్, కోశాధికారిగా రాములు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి మండల ఇన్చార్జి శంకర్, చిన్నరాజం, మచ్చ రాజేష్, నాతర శివ, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్యలు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ముథోల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కోమల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అష్ట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. మధ్య దళారుల వద్ద మోసపోకుండా వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి ప్రభుత్వం నేరుగా మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు. రైతులకు గిట్టుబాటు ధర కలిగించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు నేరుగా తమ ఖాతాల్లో వరి డబ్బులను జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ గ్రేడ్ రకం వరి ధాన్యానికి రూ.2320బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 ధరను చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద రావుపటేల్, తహసిల్దార్ శ్రీకాంత్,ఎంపీడీవో శివకుమార్, ఏపీఎం గురుచరణ్ అధ్యక్షురాలు లోలం కవిత, గ్రామస్తులు ముత్యం, ఆకుల కిషన్, సాయరెడ్డి, తదితరులున్నారు.





# నయా బాస్.. నయా.. పోలీసింగ్



- ఎస్పీ అఖిల్ మహాజన్ మార్క్
- అక్రమార్కులపై ఎస్పీ కొరడా
- ఆన్‌లైన్ మోసాలు, బెట్టింగ్‌పై ఫోకస్
- అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు
- 'మెసేజ్ యువర్ ఎస్పీ'కి శ్రీకారం
- సమస్యలపై సంప్రదించాల్సిన వాట్సాప్ నంబర్ 8712659973

ఆదిలాబాద్ జిల్లాలో పోలీస్ నయాబాస్ నయా పోలీసింగ్‌కు శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. తన మార్క్ పోలీసింగ్ అమలుకు శ్రీకారం చుట్టారు. బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచే తనదైన శైలిలో పోలీసింగ్ అమలు చేస్తున్నారు. జిల్లా పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. గంజాయి రవాణా, విక్రయాలతో పాటు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కొరఢా ఝుళిపించేలా అధికారులకు ఆదేశాలిస్తున్నారు. పోలీస్ బాస్ ఆదేశాలు ఇలా వచ్చాయో లేదో అధికారులు, సిబ్బంది అదే పనిలో నిమగ్నమై ఇప్పటికే కేసులు నమోదు చేస్తున్నారు. తాజాగా ప్రజలకు మరింత చేరువకావాలని ఉద్ధేశ్యంతో పారదర్శకంగా సేవలందించేందుకు మేసేజ్ యువర్ ఎస్పీ పేరుతో నూతన కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు ఎస్పీ అఖిల్ మహాజన్.



(ప్రభాత సమాచారం ప్రతినిధి, ఆదిలాబాద్)

ప్రజలకు మరింత చేరువకావాలని ఉద్ధేశ్యంతో మెసేజ్ యువర్ ఎస్పీ పేరుతో నూతన కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. అక్రమార్కులపై జిల్లా పోలీస్ బాస్ కొరడా ఝుళిపిస్తున్నారు. బెల్టు షాపుల నిర్వాహకులతో పాటు విలేజ్ డెవలప్మెంట్ కమిటీ(వీడీసీ)ల ఆగడాలకు చెక్ పెడుతున్నారు. అంతేకాకుండా గంజాయి, మట్కా, బెట్టింగ్‌పై ఫోకస్ పెంచారు. అ సాంఘిక కార్యకలాపాలపై నిఘా కట్టుదిట్టం చేశారు. మరోవైపు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. మొత్తంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో తన మార్క్ చూపుతున్నారు ఎస్పీ అఖిల్ మహాజన్. మార్చి 9న జిల్లా బాస్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన తనదైన శైలిలో పాలనను గాడిలో పెట్టేందుకు యత్నిస్తున్నారు. నిఘా కట్టుదిట్టం చేయడంతో పాటు శాఖాపరంగా ఆకస్మిక తనిఖీలతో అధికారులు, సిబ్బందిని అలర్ట్ చేస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణనే ధ్యేయంగా, జిల్లా ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలను అందించాలని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే నేరుగా సమాచారం అందించేందుకు 'మెస్సేజ్ యువర్ ఎస్పీ' అనే కార్యక్రమానికి తాజాగా శ్రీకారం చుట్టారు. వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చారు. సమస్యలపై వాట్సాప్ ద్వారా జిల్లా పోలీసు వాట్సప్ నంబర్ 8712659973కు సంప్రదించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, సంఘవిద్రోహ కార్యకలాపాలపై సమాచారం అందించాలనిపిస్తే ఈ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా మెసేజ్ చేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. వేగవంతమైన పరిష్కారాల కోసం ఈ వాట్సాప్ సేవలు తన పర్యవేక్షణలోనే ఉంటుందని ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు వారి పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, ఏదైనా సంఘటనలు జరిగిన పోలీసులకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## చరిత్రలో నిలిచిన వీరుడు రాంజీ గోండు

నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

1836 నుంచి 1860 వరకు బ్రిటిష్ సామ్రాజ్యవాదం, నిజాం దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా ఆదివాసీల పక్షాన సాయుధ పోరాటాన్ని నడిపించిన గొప్ప నాయకుడు రాంజీ గోండు అని పలువురు వక్తలు కొనియాడారు. రాంజీ గోండు అమరత్వానికి 165 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం రాంజీ గోండు వర్ధంతి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఖురానాపేట్ సమీపంలోని వెయ్యి ఉరుల ప్రాంతంలో ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో పూజలు, గోండు సంప్రదాయ నృత్యాలు చేశారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసీలు ర్యాలీగా బయలుదేరి చైన్ గేట్ వద్ద రాంజీగోండు విగ్రహం వద్దకు చేరుకున్నారు. తెలంగాణ ఆదివాసీ జిల్లా కార్యదర్శి, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు తొడసం శంభు ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు మల్లారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్రెడ్డి రాంజీ గోండు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. రాంజీ గోండు విగ్రహ స్థలాన్ని జాతీయ స్థాయిలో చారిత్రక స్మారకంగా అభివృద్ధి చేయాలని కోరారు. టీఏజీఎస్ జిల్లా అధ్యక్షుడు పంద్రం ఆనందారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ పోశెట్టి, సూర్యభాను, భీంరావు, సుజాత, శోభ, ఈశ్వర్, వినోద్, నాగరావు, లక్ష్మణ్, గణేశ్, రాము పాల్గొన్నారు.



## కార్మికుల రక్షణకు ప్రాధాన్యత

జైపూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటులో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ గంగాధర్రెడ్డి అన్నారు. ఎస్టీపీపీలో బుధవారం బీఎంఎస్, హెచ్ఎంఎస్, ఐఎన్టీయూసీ యూనియన్ల ప్రతినిధులు, సింగరేణి, పవర్మేక్ అధికారుల నేతృత్వంలో రక్షణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ల ప్రతినిధులు పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భద్రతపై అన్నిస్థాయిల కార్మికులకు శిక్షణ ఇవ్వాలని, కార్మికుల పనికి అనుగుణంగా రక్షణ పరికరాలు సరఫరా చేయాలన్నారు. కార్మికుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ప్లాంటులో ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ జీఎం శ్రీనివాసులు, వోఅండం చీఫ్ జెన్సింగ్, ఐఎన్టీయూసీ పిట్ సెక్రెటరీ సత్యనారాయణ, బీఎంఎస్ జనరల్ సెక్రెటరీ దుస్స భాస్కర్, హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ విక్రమ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.



## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ముథోల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)



పంటలను కాపాడుకునేందుకు బోర్లు వేసినా నీరు పడక, అప్పులు తీర్చే దారిలేక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండలంలోని రాజూర గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పతాని నడిపి మల్లన్నకు ఎనిమిది ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. గత పదేళ్లుగా పంటలు సాగు చేసేందుకు అప్పు చేసి 30 బోర్లు వేయించాడు. బోర్లలో చుక్క నీరు రాలేదు. ఈసారి యాసంగిలో రెండు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాడు. పంటకు నీరందక కళ్ల ముందే ఎండిపోయే దశకు చేరింది. పంటను కాపాడుకునేందుకు ఈ యాసంగిలోనే రెండు బోర్లు తవ్వించినా ఫలితం లేకపోయింది. బ్యాంకు, ప్రైవేటు అప్పులు రూ.8లక్షల వరకు ఉన్నట్లు తెలిసింది. అప్పులు తీర్చాలో తెలియక నడిపి మల్లన్న(56) చేనులోనే ఉరేసుకున్నాడు. మృతుడికి భార్య నర్సవ్వ, కుమారుడు మహేష్ కూతురు మానస ఉన్నారు.

## పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ప్రతిభా పరీక్ష

బెల్లంపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ప్రతిభా పరీక్షను జిల్లాలో 4, 5, 6 చదువుతున్న నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజా వేణులు కోరారు. హైదరాబాదులోని ప్రగతి నగర్‌లో ఐదవ తరగతి నుంచి డిగ్రీ వరకు పేద విద్యార్థులకు ఉచితంగా విద్యా బోధన అందిస్తున్న పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ విద్యా సంవత్సరంలో 5,6,7వ తరగతులలో విద్యార్థులను చేర్చుకోవడానికి ఈ ఎంపిక ప్రక్రియను చేపడుతుందని చెప్పారు. ఈ నెల 24న ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలో ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలు విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, సైన్స్, గణితం సబ్జెక్టుల నుండి 20 ప్రశ్నల చొప్పున మొత్తం 80 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయని చెప్పారు. ప్రస్తుతం 4,5,6 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నెల 18లోపు దరఖాస్తులను forms.gle/uhxd4dj80yxmudfm గూగుల్ ఫామ్‌లో చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుండారపు చక్రపాణి -9704634005, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల రాజా వేణు-9491345407 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

## సింగరేణి ఏరియా జీఎం దేవేందర్ - రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

రక్తదానం మరొకరికి ప్రాణదానమని ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ కోరారు. ఏరియాలోని గనుల వృత్తి ఈక్షణ కేంద్రంలో బుధవారం సింగరేణి యాజమాన్యం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి కార్మికులు సమాజ సేవలో ముందు వరుసలో ఉంటారని ఆయన గుర్తు చేశారు. ఇది వరకు ఏరియాలో అనేకసార్లు రక్తదానం చేసి తమ సేవా నిరతిని చాటుకున్నారని అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సింగరేణి కార్మికులతో పాటు కారుణ్య నియామకాల ద్వార నూతనంగా ఉద్యోగాలు పొందిన యువ కార్మికులు, రక్తదాన కార్యక్రమానికి ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారని అన్నారు. ఇప్పటి వరకు ఏరియా నుండి 2856 యూనిట్ల రక్తాన్ని మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందజేసినట్లు వివరించారు. తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరాలను నిర్వహించి వారికి అండగా ఉంటామన్నారు. అనంతరం రక్తదాతలకు ప్రశంస పత్రాలను ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏఐటియుస బ్రాంచి సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, వృత్తి శిక్షణ మేనేజర్ శంకర్, ట్రైనింగ్ అధికారి అశోక్ కుమార్, హెడ్ ఓవర్మెన్లు రాజేశం, రఘువరన్, గురుమూర్తి, పీహెచ్సి వైద్యులు రమేష్, కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్‌లు పాల్గొన్నారు.



## భూములు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలి

**రెబ్బెన, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

గోలేటి ఓపెన్ కాస్ట్‌లో భూములు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలని కాంగ్రెస్, బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ముంపునకు గురవుతున్న భూములకు ఎకరాకు రూ.25 లక్షలు చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని బుధవారం ఎమ్మెల్సీ దండె విఠల్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాదరావు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణకుమారి, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి నవీన్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉపేందర్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు వినతిపత్రం అందించారు. రైతుల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం బ్రోకర్ల ద్వారా నోటీసులు అందించి, బలవంతంగా సంతకాలు పెట్టిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు సిడాం ధర్మ పటేల్, జిట్టవేణి మహేశ్, రాములు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు రాంజీ గోండు

## గిరిజనుల అభివృద్ధికి కేంద్రం కృషి - ఎంపీ నగేశ్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

భారత స్వాతంత్రోద్యమంలో అందరినీ ఐక్యం చేసి పోరాడిన యోధుడు రాంజీ గోండు అని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం రాంజీగోండు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి పోరాడిన ఘనత రాంజీ గోండుకు దక్కుతుందన్నారు. ఆంగ్లేయులపై ధిక్కార స్వరం వినిపించిన రాంజీతో పాటు మరో వెయ్యి మంది వీరులను ఒకే మర్రిచెట్టుకు ఉరితీసిన చారిత్రక సంఘటనకు నిర్మల్ వేదిక అయిందన్నారు. అలాంటి వీరుడి చరిత్రను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని విమర్శించారు. అయితే బీజేపీ ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పార్టీ తరఫున సైతం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. బిర్సా ముండా జయంతిని జన జాతీయ గౌరవ దినోత్సవంగా తమ పార్టీ నిర్వహిస్తుండడమే ఇందుకు నిదర్శనమన్నారు. అలాగే ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ వారి పురోగతికి పాటుపడుతుందన్నారు. రాంజీ త్యాగాన్ని గుర్తిస్తూ ఆయన పేరు మీదుగా హైదరాబాద్లో రూ.25 కోట్లతో మ్యూజియం నిర్మిస్తోందన్నారు. ఆయన చేసిన పోరాటాన్ని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఇందుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కనపర్తి చంద్రకాంత్, భోంస్లే దశరథ్ పటేల్, శేఖర్, బీజేపీ నాయకులు తులసీరామ్, భూమన్న, శైలేందర్ రాజన్న, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## రైలు కిందపడి యువకుడు బలవన్మరణం



**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

రైలు కిందపడి యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. జీఆర్పీ ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల మేరకు జిల్లా కేంద్రంలోని హమాలీవాడకు చెందిన శివశంకర్ (35)కొంతకాలంగా ఏపనీ చేయకుండా ఖాళీగా తిరుగుతున్నాడు. ఈక్రమంలో మద్యానికి బానిసయ్యాడు. దీంతో దంపతుల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన శివశంకర్ బుధవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.



## ప్రియుడితో కలిసి భర్తపై హత్యాయత్నం

**ఇంద్రవెల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

ప్రియుడితో కలిసి భర్తపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని హీరాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గోపాల్పూర్ చోటు చేసుకుంది. గ్రామస్తులు, ఎస్సై సునీల్ తెలిపిన వివరాల మేరకు గోపాల్పూర్‌కు చెందిన లాండ్గే సాహెబ్‌రావ్ నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని దోందరి గ్రామానికి చెందిన ఎల్లవ్వతో రెండేళ్ల క్రితం వివాహమైంది. దంపతులకు కుమార్తె సంతానం. వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వరుసకు చిన్నమ్మ కుమారుడైన సట్ల దశరథ్ ఏడాది నుంచి సాహెబ్‌రావ్ ఇంట్లోనే ఉంటూ ఎల్లవ్వతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. గమనించిన సాహెబ్‌రావ్ భార్యను మందలించాడు. దీంతో తమకు అడ్డువస్తున్న భర్తను ఎలాగైనా చంపాలనుకుంది. ప్రియుడు దశరథ్ కలిసి బుధవారం తెల్లవారు జామున సాహెబ్‌రావ్‌పై గొడ్డలి, రాళ్లతో దాడి చేసి పారిపోయారు. ఘటనలో సాహెబ్‌రావ్ తలకు తీవ్రగాయాలు కావడంతో గ్రామస్తులు ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. హత్యయాత్రానికి గల కారణలను అడిగి తెలుసుకున్నారు. బాధితుని సోదరుడు లాండ్గే బాపురావ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మహిళను కాపాడిన కానిస్టేబుల్

**ముథోల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

బాసర గోదావరినదిలో దూకేందుకు యత్నించిన మహిళను కానిస్టేబుల్ మోహన్సింగ్ అడ్డుకుని ప్రాణాలు రక్షించాడు. భైంసా పట్టణం లోని గుంటగల్లికి చెందిన మహిళ బుధవారం కుటుంబ సమస్యలతో నదిలో దూకేందుకు ప్రయత్నించడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మోహన్ సింగ్ అడ్డుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. ఎస్సై గణేశ్ కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



# పేదలకు వరం.. ఇందిరమ్మ ఇళ్లు

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు - ఇందిరమ్మ ఇంళ్లతో పేద ప్రజల్లో ఆనందం..
- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి ఇల్లు కల సహకారం - గత తొమ్మిదేళ్లుగా సొంత ఇల్లు కల.. కలగానే మారింది..
- చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డ వివేక్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వంశీ

**చెన్నూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సొంత ఇంటి కళను నెరవేరుస్తామని చెన్నూర్ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణలు స్పష్టం చేశారు. మండలంలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన పొన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. మండలంలో తొలి విడత పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన పొన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిర్మించడం జరుగుతుందని అర్హులందరూ ఇందిరమ్మ ఇంటి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుపేదలందరికీ నాణ్యమైన నివాస గృహాలను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. పేదల ముఖాలో చిరునవ్వులు చూడటమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. ఇండ్ల నిర్మాణ పనులు చురుగ్గా పూర్తిచేయలని అధికారులకు ఆదేశించినారు. ఈ సందర్భంగా గ్రామస్తులను గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్ తహసిల్దార్ సతీష్ కుమార్, జిల్లా హౌసింగ్ పిడి బన్సిలాల్, కాంగ్రెస్ నాయకులు రాంచందర్, మాసు సంతోష్ కుమార్, పెంచాల రాజలింగు, కొట్టే సంపత్ కుమార్ పటేల్, కడారి జీవన్ కుమార్, బేర సమ్మయ్య, సతీష్, భూషణం, రవి, అనిల్, పోచయ్య, రాములు పాల్గొన్నారు.



# ఆదర్శంగా నిలుస్తున్న బ్రహ్మంగావ్ పాఠశాల



**ముథోల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం బ్రహ్మంగావ్ పాఠశాల ఆదర్శంగా నిలిచింది. ఈ ప్రాథమిక పాఠశాలలో గురుకుల విద్యాభ్యాసం కోసం 8 మంది విద్యా ర్థులు పరీక్ష రాయగా ఏడుగురు విద్యార్థులు అదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అర్హత సాధించారు. ప్రైవేట్ పాఠశా లలకు దీటుగా ఈ పాఠశాల విద్యార్థులు రెసిడెన్షియల్ స్కూల్లో సీట్లు పొందటం ఆదర్శంగా మారింది. మొట్ట మొదటిసారిగా విద్యార్థులు అర్హత సాధించడం పట్ల ప్రశంసలు అందుకుంటున్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బుచ్చన్ గారి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, మారుతిలను గ్రామస్తులు తల్లిదండ్రులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అర్హత సాధించడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థుల ఎంపికపై గ్రామ అభివృద్ధి కమిటీ హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీ-2 పరీక్షలు ప్రారంభం



**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు సంగ్రహణాత్మక మూల్యాంకన(ఎస్ఏ-2) పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. 96,038 మంది విద్యార్థులు ఉండగా.. వీరిలో బాలురు 49,846, బాలికలు 46,192 ఉన్నారు. ఈ నెల 17వరకు పరీక్షలు నిర్వహిస్తారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి ప్రశ్నపత్రాలను ఆయా మండల కస్టోడియన్(ఎంఈవో) జాయింట్ కస్టోడియన్ సహాయంతో అన్ని పాఠశాలలకు పంపిణీ చేశారు. 6 నుంచి 9వ తరగతుల ప్రశ్నపత్రాలను ఉదయం ఎనిమిది గంటలకు సంబంధిత ఎంఆర్సీ, కస్టోడియన్ హైస్కూల్ స్కూల్ నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీసుకెళ్లి విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు.

# విహారయాత్రలో విషాదం

### ఛత్తీస్‌గడ్‌లో నీటమునిగి నస్పూర్ వాసి మృతి

**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణ పరిధిలోని షిర్కేకాలనీకి చెందిన దొరిసెట్టి పృథ్వీరాజ్ (32) మంగళవారం ప్రమాదవశాత్తు ఛత్తీస్‌గడ్‌లోని అమృతధార జలపాతంలో నీటమునిగి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు షిర్కేకాలనీకి చెందిన దొరిసెట్టి తిరుపతి కుమారుడు పృథ్వీరాజ్ ఛత్తీస్‌గడ్‌లోని (ఎస్ఈసీఎల్) కోలిండియాలో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం విధులు ముగించుకుని తోటి ఉద్యోగులతో కలిసి సమీపంలోని అమృతధార జలపాతాన్ని వీక్షించడానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు జలపాతంలో నీటమునిగి అతనితో పాటు మరో ఉద్యోగి మృతి చెందాడు. మృతునికి భార్య నిహారిక, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని బుధవారం నస్పూర్‌కు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. పృథ్వీరాజ్ మృతితో షిర్కేకాలనిలో విషాదం నెలకొంది.



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ముథోల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం భైంసాలోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ముథోల్, భైంసా, బాసర మండలాల్లోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు రూ.2,03,500 సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కుభీర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నవనీత్ కుమార్ అన్నారు. ఈ పథకానికి అర్హులైన అందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీఓ మోహన్ సింగ్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఉన్నారు.

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి

**వేమనపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**



గత నెల 20న మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గొర్లపల్లి కొత్త కాలనీకి చెందిన నికాడి నగేష్ (25) విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ హెల్పర్ (ఎన్ఎంఆర్)గా పనిచేస్తున్నాడు. తనకు ఎవరూ పిల్లను ఇవ్వడం లేదని తరచూ బాధపడుతుండే వాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో గత నెల 20న గ్రామ సమీపంలో ఉన్న మామిడి తోటకు వెళ్లి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చెన్నూర్, మంచిర్యాల, కరీంనగర్, అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని సోదరుడు సాయికిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్యాంపటేల్ తెలిపారు. మృతుని తండ్రి విజయ్కుమార్ సైతం 11 నెలల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటి పెద్ద కుమారుడు మృతి చెందడంతో తల్లి అమృత విలపించిన తీరు అందరిని కంటతడి పెట్టించింది.



## జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

**బజార్‌హత్నూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మండల రైతులు ఎంపీ గోడం నగేష్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ సానుకూలంగా స్పందించి మండల కేంద్రంలో జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పటు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మేకల వెంకన్న, మాజీ జడ్పీటీసీలు మల్లెపూల నర్సయ్య, కొత్త శంకర్, రైతులు ఇర్ల శివుడు, డుబ్బుల చంద్రశేఖర్, లక్కం శంకర్, మేకల లింగన్న, చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌కు ట్రామా కేర్ సెంటర్ మంజూరు



**కాగజ్‌నగర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ నగరంలోని టివివిపి కార్యాలయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే హరీష్ బాబు ఈ సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ



**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాలలోని అశోక్ రోడ్ సెక్టార్ పరిధి రాజీవ్‌నగర్-2 అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్ మాధవి లబ్ధిదారులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

## గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలని కోరు తూ ఖాళీ గ్యాస్ సిలిండర్లతో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్ మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్, చమురు ధరలు పెంచి సామాన్య ప్రజలపై పెనుభారం మోపిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల కార్తీక్, కోరెంగా మాలశ్రీ, టికానంద్, నాయకులు శ్రావణి పాల్గొన్నారు.



## అవసానదశలో వయోవృద్ధుల అష్టకష్టాలు

### కొడుకుపై ఎస్పీకి వయోవృద్ధుల ఫిర్యాదు

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

కంటికి రెప్పలా కాపాడుకొని అల్లారు ముద్దుగా పెంచిన పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించకపోవడం వలన వారు జిల్లా ఎస్పీ జానకి షర్మిలను కలిసి తమ గోడు వెల్లబుచ్చుకున్నారు. దిలావర్‌పూర్ చెందిన బెల్లాల్ నర్సయ్యను తన పెద్ద కుమారుడు తమ పేరు మీద ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించుకుని మనోవేదనకు గురి చేస్తున్నాడని వృద్ధుడు నర్సయ్య ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. దీంతో స్పందించిన ఎస్పీ జానకీ షర్మిల విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

## పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలి



**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని ఆయా ప్రాంతాలలో పారిశుధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ మైనార్టీల యువజన విభాగం అధ్యక్షులు ఎహెతేశ్యాం అలీ, రమేజ్ రాజాలు మాట్లాడుతూ రంజాన్ మాసంలో సౌకర్యాలు కల్పించినందుకు అభినందనలు తెలిపారు. శివారు ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు.

## చెరువుల భూముల ఆక్రమణ

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

చారిత్రాత్మక మూతి తలాబ్, పల్లిచెరువుల పరివాహక ప్రాంతాలలో ఆక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ మైనార్టీల విభాగం నాయకులు సయ్యద్ అక్రం అలీ, మహమ్మద్ నయీముద్దీన్ ఉన్నారు.



## బికినీలో తేజశ్వి గ్లామర్ షో..



యంగ్ బ్యూటీ తేజశ్విని రెడ్ బికినీలో గ్లామరస్ ఫొటోలను షేర్ చేసింది. ఈ ఫొటోలను షేర్ చేసిన క్షణాల్లోనే వైరల్ అయ్యాయి. వందలాది లైక్‌లు, ఫైర్ ఎమోజీలతో కామెంట్ సెక్షన్ నిండిపోయింది. ఒకప్పుడు వరుస సినిమాలతో ఫుల్ బిజీగా రాణించిన తేజశ్వి కోవిడ్ తర్వాత సైలెంట్ అయిపోయింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మకు సినిమా అవకాశాలు బాగా తగ్గిపోయాయి. సినిమాల్లో కనిపించకపోయినా తరచూ సోషల్ మీడియాలో, టీవీ షోలలో కనిపిస్తూ అలరిస్తోంది బ్యూటీ. అప్పడప్పుడు నెట్టింట హాట్ ఫొటో షూట్స్ తో అందాల విధ్వంశం సృష్టిస్తుంది. తాజాగా రెడ్ బికినీలో తేజు స్టన్నింగ్ ఫొటోషూట్ సోషల్ మీడియాను హీటెక్కించింది. షేర్ చేసిన క్షణాల్లోనే ఫొటోలు వైరల్ అయ్యాయి.సోషల్ మీడియా తరచూ సరికొత్త ఫ్యాషన్ లుక్స్ తో నెటిజన్లను ఆకట్టుకుంటుంది. మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్, సినిమాల్లో నటించింది.



## తమన్నా నిర్మాత కన్నుమూత!



బాలీవుడ్ లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నిర్మాత సలీమ్ అక్తర్ కన్నుమూశారు. 87 ఏళ్ల అక్తర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. స్టార్ హీరోయిన్లుగా వెలుగు చూసిన రాణీ ముఖర్జీ,తమన్నాలను ఇండస్ట్రీకి పరిచయం చేసింది ఈయనే. 1980, 1990లలో అమిర్ ఖాన్, బాబీ డియోల్, మిథున్ చక్రవర్తిలతో ఆయన వరుసగా సినిమాలు చేసేవారు. 'చోరోన్ కి బారాత్', 'ఖయామత్', 'లోహా', 'పార్టీషన్', 'ఫూల్ ఔర్ అంగారే', 'బాజీ', 'ఇజ్జత్' మరియు 'బాదల్' వంటి చిత్రాలకు సలీం గుర్తింపు తెచ్చుకున్నారు. రాణి ముఖర్జీ 1997లో నిర్మాత సలీం చిత్రం రాజా కీ ఆయేగీ బారాత్‌తో రంగప్రవేశం చేయగా, తమన్నా భాటియా 2005లో చాంద్ సా రోషన్ చెహ్రా చిత్రంతో బాలీవుడ్ చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది.సలీం అక్తర్ షామా అక్తర్‌ను వివాహం చేసుకున్నాడు. ఏప్రిల్ 09 బుధవారం జోహార్ ప్రార్థనల తర్వాత మధ్యాహ్నం 1.30 గంటలకు ఇర్లా మసీదు సమీపంలోని శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు జరుగుతాయి.

## సీత అడల్ట్ సిరీస్‌తో తప్పు చేస్తోందా?



కేవలం నటిగానే కాదు ఎంటర్ ప్రెన్యూర్ గాను ఆలియా భట్ ప్రణాళికలు ఆశ్చర్యపరుస్తున్నాయి. తన సంపాదనను తెలివిగా వ్యాపారంలో పెట్టుబడులు పెడుతూ భారీ లాభాల్ని ఆర్జిస్తోంది. మరోవైపు సినీనిర్మాతగాను ఆలియా విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఇంతకుముందు షారూఖ్ తో కలిసి డార్లింగ్స్ అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ సినిమా విజయం సాధించింది. ఇటీవల జిగ్రా అనే చిత్రాన్ని నిర్మించినా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. ఆలియా ఇకపైనా సినీనిర్మాణంలో సీరియస్ గా ముందుకు సాగుతోంది. తాజా సమాచారం మేరకు.. అలియా భట్ పూర్తిగా కొత్తవారితో అడల్ట్ వెబ్ సిరీస్‌ను నిర్మించబోతున్నట్లు సమాచారం. దీనికి ఎవరు దర్శకత్వం వహిస్తారు? అనేదానిపై స్పష్టత లేదు. అడల్ట్ సిరీస్ కథ, కాన్సెప్ట్ విన్న తర్వాత ఆలియా నో చెప్పలేకపోయారట. అయితే ఈ సిరీస్ లో బో* కంటెంట్ ఆశ్చర్యపరుస్తుందని చెబుతున్నారు. ఆర్.ఆర్. ఆర్ లో సీతగా నటించిన ఆలియాకు సౌత్ లో ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. కానీ అందుకు విరుద్ధమైన కంటెంట్ ని ఆలియా ప్రోత్సహించడం ఆశ్చర్యకరమే.డార్లింగ్స్, జిగ్రా తర్వాత ఈ వెబ్ సిరీస్ తో నిర్మాతగా మరో అడుగు ముందుకు వేసేందుకు ప్రయత్నిస్తోంది. కానీ కంటెంట్ పరంగా ఎలాంటి విమర్శల్ని అయినా ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరోవైపు ఆలియా నటిగాను తన కెరీర్ పైనా ఫోకస్ చేసింది. తదుపరి శివ్ రావైల్ దర్శకత్వం వహించిన స్పై యాక్షన్ డ్రామా `ఆల్ఫా`లో నటిస్తోంది.



## కంగనా ఇంటికి లక్ష రూపాయల కరెంట్ బిల్లు..

బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌ఓవైపు సినిమాలు, రాజకీయాలతో బిజీగా ఉన్నారు. అయితే ఇటీవలే హిమాచల్ ప్రదేశ్ లోని మండిలో జరిగిన ఓ రాజకీయ కార్యక్రమానికి హాజరైన కంగనా.. మనాలిలోని తన ఇంటికి రూ. లక్ష కరెంట్ బిల్లు రావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. నెలవారీ విద్యుత్ బిల్లు రూ. లక్ష దిగ్భ్రాంతికరమైన విషయమని పంచుకున్నారు. తాను ప్రస్తుతం నివసించని ఇంటికి రూ. లక్ష బిల్లు విధించడంపై కాంగ్రెస్ నేతృత్వంలోని హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న ఇలాంటి పరిస్థితులు సిగ్గుచేటని అన్నారు. నా సోదర, సోదరీమణులు నేను కోరేది ఒక్కటే మనమంతా ఇలాంటి సమస్యలపై క్షేత్రస్థాయిలో పనిచేయాలి. దేశాన్ని, రాష్ట్రాన్ని నడిపించాల్సిన బాధ్యత మనది అని తెలిపారు.

## బిజీగా ఉంటేనే ప్రశాంతంగా ఉంటా

తెలుగు ప్రేక్షకులకు రకుల్ ప్రీత్ సింగ్ గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. దాదాపు తెలుగు అగ్ర హీరోలందరితోనూ నటించిన రకుల్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఈ మధ్య రకుల్ పెద్దగా ఫామ్ లో లేకుండా పోయింది. రకుల్ నటించిన ఇండియన్2, మేరే హస్బెండ్ కీ బీవీ సినిమాలు అంచనాలను అందుకోలేకపోయాయి.ప్రస్తుతం అజయ్ దేవగణ్, మాధవన్ లీడ్ రోల్స్ లో వస్తోన్న దే దే ప్యార్ దే2 లో నటిస్తోన్న రకుల్, నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న రామాయణంలో కూడా నటించనుందని వార్తలొస్తున్నాయి. భాషతో సంబంధం లేకుండా తనకు నచ్చిన పాత్రలన్నీ చేసుకుంటూ వెళ్తున్న రకుల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకుంది. ఎవరైనా సరే తమ కెరీర్లో ఉన్న ఫ్లాపుల గురించి మాట్లాడటానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపించరు. కానీ రకుల్ మాత్రం ఎలాంటి మొహమాటం లేకుండా ఫ్లాపుల గురించి మాట్లాడుతుంది. హిట్టూ ఫ్లాపుతో పాటూ బాక్సాఫీస్ వద్ద సక్సెస్సే కీలకమైన ఈ రోజుల్లో రకుల్ నిజాయితీగా ఫ్లాపుల గురించి మాట్లాడటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఇండస్ట్రీలో హిట్టూ, ఫ్లాపులు చాలా కామన్ అని చెప్తున్న రకుల్, జీవితంలో మార్పులు చాలా సహజమని ఎన్ని కష్టాలొచ్చినా డబుల్ ఎనర్జీతో వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని, అలా చేయాలంటే ముందుగా మనమీద మనకు నమ్మకముండాలని అప్పుడే ఏదైనా సాధ్యమవుతుందని రకుల్ అభిప్రాయపడింది. తన గురించి చెప్తూ, పనిలో ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉంటానని చెప్తోన్న రకుల్, షూటింగ్ లేకుండా ఖాళీగా ఉంటే ఎంతో ఒత్తిడికి గురవుతుంటానని తెలిపింది. వరుస షూటింగ్స్ లో తన షెడ్యూల్ నిండిపోయి ఉంటే తనకెంతో ఆనందంగా, ప్రశాంతంగా ఉంటుందని చెప్తోన్న రకుల్ ప్రతీ రోజూ కెమెరా ముందుకు ఎదుర్కోవడం తన లైఫ్ లో రొటీన్ గా మారిపోయిందని, ఈ లైఫ్ స్టైలే తననను మంచి పొజిషన్ కు తీసుకెళ్లిందని, ఇది ఇలానే కంటిన్యూ అవాలని కోరుకుంటున్నట్టు రకుల్ తెలిపింది.



## తులం బంగారం హామీ అమలు చేయాలి

వాంకిడి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మీ పథకం నగదు అందించడంతోపాటు తులం బంగారం హామీ అమలు చేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి డిమాండ్ చేశారు. వాంకిడి మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు 91 చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే-6 గనికి ప్రత్యేక స్థానం



శ్రీరాంపూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

సింగరేణిలో ఆర్కే-6 గనికి ప్రత్యేక స్థానం ఉందని శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్ అన్నారు. ఈ గని ఏర్పాటు చేసి 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం గనిపై వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీఎం మాట్లాడుతూ వేలాది మంది కార్మికులు ఇక్కడ పనిచేసి బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగస్వామ్యం అయ్యారన్నారు. ఎస్ఓఎల్ సెక్షన్లో అత్యధిక ఉత్పత్తిని సాధించి కంపెనీలోనే రికార్డు నమోదు చేసుకుందన్నారు. బొగ్గు నిల్వలు అడుగంటడంతో మరో రెండు నెలల్లో గనిని మూసివేస్తున్నామన్నారు. ఏరియా ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, గని మేనేజర్ తిరుపతి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, బ్రాంచి సెక్రెటరీ బాజీసైదా, రక్షణాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మంచిర్యాల నాయకులు విస్తృత ప్రచారాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా పట్టణంలోని వార్డులు, గ్రామాల్లో వాల్ పెయింటింగ్లు రాయించారు. బుధవారం మంచిర్యాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి వద్ద స్వయంగా ఆయన వాల్ రైటింగ్ చేశారు. ఈ నెల 27న వరంగల్లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను పురస్కరించుకొని అభిమానులు, సభకు రావాలని కోరారు.



# వరి కోతల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి



మందమర్రి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

రైతులు వరి కోతల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి అధిక దిగుబడి సాధించాలని మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజులు కోరారు. మండలంలోని బొక్కలగుట్ట గ్రామంలో బుధవారం యాసంగి వరి పంట కోతల్లో, కోతల అనంతరం రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యాసంగి వరి కోతల సమయం సమీపించి నందున, పూర్తి పరిపక్వత చెంది, బాగా ఆరిన వరిని మాత్రమే కోతలు చేపట్టాలని, కోయు సమయంలో గింజలో తేమ శాతం కేవలం 14 నుంచి 17 శాతం మాత్రమే ఉండాలని, హార్వెస్టర్ యంత్రం బ్లోయర్ పంక వేగం 18 నుంచి 20 ఆర్పియం ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తద్వారా తాలు, తప్ప లేని నాణ్యమైన ధాన్యాన్ని పొందవచ్చని, కొనుగోలులో ఇబ్బందులు ఉండవని వారు స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు ఎత్తు ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలి, మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని తద్వారా అకాల వర్షాలు వచ్చినప్పుడు కల్లాల్లోని ధాన్యం నీటిలో మునిగి తడవకుండా కాపాడుకోవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజులు సూచించారు. మండలంలోని బొక్కల గుట్టలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో వారు మాట్లాడారు. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే ధాన్యంలో నిర్దిష్ట నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని, వచ్చిన ప్రతి ధాన్యం కుప్పకు ఏఈఓ పర్మిట్ని అనుసరించి క్రమ పద్ధతిలో వరుస సంఖ్య కేటాయించి రిజిస్టర్ లో నమోదు చేసి, ఓపిఎంఎస్ సైట్తో వివరాలు పోల్చి చూసుకొని వెంటనే తూకం చేసి, ట్రక్ చిట్ ద్వారా రైస్ మిల్లులకు పంపించాలని, వెంటనే రైతుకు కొనుగోలు పత్రం అందించాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు నీడ, చల్లని త్రాగు నీరు, ఓఆర్ఎస్ పాకెట్స్, సరిపడా టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని వరి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఆదేశించారు. వరి పంట ఉత్పత్తికి సరిపడ భూమి వివరం పత్రాలతో పాటు, ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా పుస్తకం తప్పనిసరిగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినప్పుడే కేంద్రం నిర్వాహకులకు అందించాలని, దొడ్డ వడ్లు గ్రేడ్ -ఏ ధాన్యానికి రూ.2320, గ్రేడ్-బి ధాన్యానికి రూ.2300 ఒక క్వింటాలుకి మద్దతు ధరతో పాటు సన్నాలకు రూ.500 బోనస్ కూడా ప్రభుత్వం ఇస్తుందని రైతులకు తెలిపారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు దొడ్డు, సన్న రకాల వరి ధాన్యాన్ని కేంద్రంలో వేరు వేరుగా ఉంచాలని, సన్న రకాల బస్తాలను ఎరుపు రంగు సుతిల్ దారంతో కుట్లు వేసి సంచిపై ఎస్ అక్షరంతో ప్రత్యేకంగా చూపించాలని,అదే విధంగా దొడ్డు రకం ధాన్యం సంచులను ఆకుపచ్చ రంగు సుతిల్ దారంతో కుట్లు వేయాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. సమావేశంలో బొక్కలగుట్ట గ్రామ పరిధి రైతులు,కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి కృషి



ఇచ్చోడ, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కుమ్ర కోటేశ్ అన్నారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోకస్మన్నూర్లో బుధవారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్, మహాత్మా గాంధీల వారసత్వాన్ని కాపాడుతూ ముందుకు సాగుతోందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి బీజేపీ తూట్లు పొడిచి, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని తీసుకువచ్చేలా కుట్రలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయ కులు కల్లెం నారాయణ్ రెడ్డి, లక్ష్మణ్, ముస్తాఫా, గోవర్ధన్, ప్రభాకర్, షాదుల్లా, శివకుమార్ పాల్గొన్నారు.

## రాంజీగోండుకు ఘన నివాళి

ఆసిఫాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

స్వాతంత్ర్య పోరాట యోధుడు, ఆదివాసీ ముద్దుబిడ్డ మర్సుకోల రాంజీగోండు వర్ధంతిని జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు మాలశ్రీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం జరిగిన తొలితరం ఉద్యమంలో అనేక మంది ఆదివాసీలు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపా రు. ప్రస్తుతం ఏజెన్సీలోని సహజ సంపద, ఖనిజ వనరులను బహుళజాతి కంపెనీలకు దొడ్డిదారిలో దోచిపెడుతున్నారని ఆరోపించారు. జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్, నాయకులు నైతం రాజు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.





## అధైర్యపడకండి.. అండగా ఉంటా

ముథోల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

నిర్మల్ జిల్లా కుంటాల మండలం ఓలా గ్రామంలోని విశ్వ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రాజశేఖర్, రంజిత్, రాకేష్ల వడ్రంగి వర్క్ షాపులు ఇటీవల షార్ట్ సర్క్యూట్తో దగ్ధమయ్యాయి. ఆ దుకాణంలో ఉన్న పనిముట్లు, ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. గ్రామస్థుల ద్వారా సమాచారం తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ బుధవారం ఓలా గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాలిపోయిన దుకాణాలను పరిశీలించారు. బాధలో ఉన్న కుటుంబీకులను ఓదార్చారు. ధైర్యం కోల్పోవద్దని కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. దగ్ధమైన మూడు దుకాణాలను మోహన్రావ్ పటేల్ ప్రజాట్రస్ట్ ఆధ్వర్యంలో వారం రోజుల్లో నిర్మించి ఇస్తానని మోహన్ రావ్ పటేల్ హామీ ఇచ్చారు. ఆయన వెంట లక్ష్మణ్, నర్సయ్య, ముథోల్ మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్, రవి, రఘువీర్, ట్రస్ట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు పునరావృతం కావొద్దు




శ్రీరాంపూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

సింగరేణిలో ప్రమాదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డీఎంఎస్) ఎన్.నాగేశ్వర్రావు సూచించారు. బుధవారం సీసీసీలోని సింగరేణి గెస్ట్ హౌజ్ కాన్ఫరెన్స్ హాల్లో బెల్లంపల్లి రీజియన్లోని భూగర్భ గనుల్లో రూఫ్ ప్రమాదాలు, రక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన ప్రమాదాలపై విచారణ జరిపి మరో సారి అలా జరుగకుండా చూడాలన్నారు. రూఫ్ ప్రమాదాల నివారణకు కొత్త టెక్నాలజీని వాడుకోవాలన్నారు. ఇన్స్యూస్ భాస్టింగ్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీఎంఆర్ 2017 కోర్మైన్స్ రూల్స్ను పాటిస్తూ సపోర్టింగ్ చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ప్రేంకుమార్, కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం కే. రఘుకుమార్, శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్, మందమర్రి జీఎం దేవేందర్, బెల్లంపల్లి జీఎం విజయ భాస్కర్రెడ్డి, ఏరియా సేఫ్టీ అధికారులు శ్రీధర్రావు, రాయమల్లు, ఏజెంట్లు రాజేందర్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకే షీటీం బృందాలు

ఆదిలాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

జిల్లా వ్యాప్తంగా మహిళలు, చిన్నారులు ఎలాంటి భయాందోళనలు లేకుండా, ఎలాంటి సమస్యలు షీటీం బృందాన్ని సంప్రదించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం షీ టీం సభ్యులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఇది వరకే ఉన్న షీ టీం బృందాన్ని ప్రస్తుతం మరింత పటిష్ఠంగా ఏర్పాటు చేసి, సిబ్బందిని మరింత కేటాయించి నట్లు చెప్పారు. మహిళలు, యువతులు అత్యవసర సమయంలో 8712659953 నంబర్ను సంప్రదించాలన్నారు.



## గిరిజన డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభం

ఆదిలాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ శివకృష్ణ బుధవారం తెలిపారు. బీఏ (హెచ్ఈపీ), బీకాం (సీఏ), బీఎస్సీ, బీజెడ్సీ, డాటా సైన్స్, స్టాటిస్టిక్స్ కోర్సులు ఉన్నాయని పేర్కొన్నారు.





### ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- మెరుగైన విద్యనందించాలి - ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్తా**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఏ పిఓ కుష్బుబు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం రెబ్బెన మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలను కుష్బూ గుప్తా ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ సూచించారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరి యా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. గోలేటి లోనిఆశ్రమ పాఠశాలలో ఆరో ప్లాంట్ పనిచేయందున పిల్లలు బోర్వెల్ నీళ్లు తాగడంపై ఆరా తీశారు. మెనూ సక్రమంగా పాటించకపోవడంపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రోజున బ్రేక్ ఫాస్ట్ స్నాక్స్, మజ్జిగ అందించకపోవడం, శానిటేషన్ సక్రమంగా లేనందున ప్రధానోపాధ్యాయుడు రవీందర్, వార్డెన్ మోహన్ దాస్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఆసిఫాబాద్ లోని బాలుర ఆశ్రమ పాఠశాలలో మెనూ ప్రకారం వెజ్‌బిర్యానీ పెట్టాల్సింది పెట్టనందున, ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయిన రాజేశ్వర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వార్డెన్, డిప్యూటీ వార్డెన్, స్టాఫ్ సమయానికి అందు బాటులో లేకపోవడంపై పీఓ ఆగ్రహించారు.





## రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో చోరీ

### రూ.70 వేల నగదు అపహరణ

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాల సమీపంలోని విశ్రాంత ఉద్యోగిని కొలిపాక వరలక్ష్మి నివాసంలో బుధవారం చోరీ జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం... వరలక్ష్మి పనినిమిత్తం మంగళవారం తమ కుమార్తె గ్రామమైన కెరమెరి మండలానికి వెళ్లారు. కాంపౌండ్‌వాల్‌కు సంబంధించిన గేట్లకు వేసిన తాళం, ప్రధాన ద్వారం తలుపులకు సంబంధించి బెడం పగలగొట్టి ఉండడాన్ని బుధవారం ఉదయం వరలక్ష్మి కోడలు కవిత గమనించారు. వెంటనే వరలక్ష్మికి ఫోన్‌లో సమాచారం అందించారు. వరలక్ష్మి ఇంటికి చేరుకుని గమనించగా ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. అత్యవసర పనుల నిమిత్తం బీరువాలో దాచి ఉంచిన రూ.70 వేల నగదును అపహరించినట్టు గుర్తించారు. నగదుతో పాటు ఇతర వస్తువులు కూడా దొంగిలించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న సీఐ రవీందర్ సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన స్థంలో ఫింగర్ ప్రింట్ పోలీసు అధికారులతో పలు ఆధారాలను సేకరించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

పోలీసులు ప్రజలకు జవాబు దారీగా ఉండాలని డీసీపీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను బుధవారం ఆయన సందర్శించారు. సిబ్బందితో సమావేశమై జిల్లా కేంద్రంలో నేరాలు, నియంత్రణ చర్యలపై సమీక్షించారు. పట్టణ శివారు బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, గంజాయి సేవించడం, పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. పట్టణంలో రాత్రి 10.30 గంటల తర్వాత మద్యం దుకాణాలు, హెూటళ్లు, బార్లు, వ్యాపార సముదాయాలు, టీ స్టాళ్లు మూసి వేయించాలని తెలిపారు. రాత్రివేళ బస్టాండ్, రైల్వేస్టేషన్, లాడ్జిల్లో తనిఖీలు నిర్వహించాలని, అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించాలని తెలిపారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏసీపీ ప్రకాష్, సీఐ ప్రమోద్ రావు, ఎస్సైలు ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్, వినీత, సిబ్బంది పాల్గొన్నారు.



## రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం



**డీసీసీబీ చైర్మన్ బోజా రెడ్డి**

**తాంసి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుడిచిపెట్టే దిశగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని డీసీసీబీ అధ్యక్షుడు అడ్డి బోజారెడ్డి ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ ప్రచార పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా తాంసి మండలంలో చేపట్టిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ తో కలిసి వడ్డడి నుండి జామిడి గ్రామం వరకు బుధవారం పాదయాత్ర కొనసాగించారు. ఈసందర్భంగా డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్, మహాత్మా గాంధీల వారసత్వాన్ని కాపాడుతూ ముందుకు సాగుతోందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి బీజేపీ తూట్లు పొడిచి, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని తీసుకువచ్చేలా కుట్రలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నారాయణ, నాయకులు శ్రీధర్ రెడ్డి, సంతోష్, నరేష్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాల పట్టివేత

**బెజ్జూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

నకిలీ పత్తి విత్తనాలపై ప్రత్యేకంగా పెట్టినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలోని నవత ట్రాన్స్‌ఫోర్ట్‌లో 45 కేజీల నకిలీ బీటీ విత్తనాలు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీ చేపట్టారు. బెజ్జూరు మండలానికి చెందిన చంద్రశేఖర్ విజయవాడ నుంచి 45 కేజీల ట్రాన్స్‌ఫోర్ట్ ద్వారా గన్ని సంచిలో రవాణా చేశారు. పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాల విలువ రూ.1.57 లక్షలు ఉం టుందని సీఐ తెలిపారు.నకిలీ విత్తనాలను అమ్మి అమాయక రైతులను మోసంచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

### అధికారులతో ఇందిరమ్మ

## ఇళ్ల లబ్ధిదారుల వాగ్వాదం

**బోథ్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని కుచులాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అధికారుల మధ్య వాగ్వా దం నెలకొంది. బుధవారం ఎంపీడీవో రమే ష్, హౌసింగ్ అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం 400 నుండి 500 ఎస్. ఎఫ్.ష్టి స్థలంలోనే నిర్మించాలని అలాగే గోడల నిర్మాణానికి సిమెంటు బ్రిక్స్ వాడాలని అధికారులు సూచించగా లబ్ధిదారులు వ్యతిరేకించారు. అధికారులు మాట మారుస్తున్నారని విమర్శించారు. లబ్ధిదారుడు తనకు చెందిన స్థలంలో రెండు లేదా మూడు బెడ్ రూములు గాని కట్టుకుంటాడని ఇంత స్థలంలో మాత్రమే కట్టుకోవాలని సూచించడంలో మతలబేంటి అని లబ్ధిదారులు ప్రశ్నించారు. సిమెంట్ బ్రిక్స్ నాసిరకంగా ఉన్నాయని, వాటి స్థానంలో ఎర్ర ఇటుకలను వాడుతామని తేల్చి చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయలను లబ్ధిదారులకు ఇవ్వాలని అన్నారు. ఇల్లు నిర్మాణ సమయంలో లేని నిబంధనలు బేస్మెంట్ పూర్తయిన తర్వాత ఎలా వచ్చాయని నిలదీశారు. దింతో కాసేపు అధికారులకు లబ్ధిదారులకు మధ్య వాగ్వాదం నెలకొంది. కాగా కూచులాపూర్ గ్రామానికి 232 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కాగా 9 ఇళ్ళు బేస్మిట్ పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి పరీక్షల నిర్వహణపై జిల్లా విద్య, వైద్య, ఆరోగ్య, రవాణా, ఆర్టీసీ, విద్యుత్, గ్రామీణనీటి సరఫరా, తపాల శాఖాధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రకటించిన కార్యాచరణ ప్రకారం ఈ నెల 20 నుంచి 26 వరకు జిల్లాలో జరుగనున్న పది, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతీ రోజు ఉదయం, మధ్యాహ్నం రెండు పేపర్లు ఉంటాయన్నారు. పదోతరగతి పరీక్షల కోసం ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ఆసిఫాబాద్‌లోని జక్కాపూర్ జిల్లా పరిషత్, కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, ఫర్నీచర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతీ పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సమావేశంలో పరీక్షల కమిషనర్ ఉదయబాబు, డీఎంహెచ్‌వో సీతారాం, ఆర్టీసీ డీఎం రాంచందర్, విద్యుత్ శాఖాధికారి శేషరావు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దాలి



- ప్రతీ ఒక్కరికి సంపూర్ణ పోషకాహారం అందాలి
- అందరూ సమిష్టిగా కృషి చేయాలి
- పోషణ్ పక్షం పోస్టర్లను ఆవిష్కరించిన ఆదిలాబద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

పోషణ్ అభియాన్, పోషణ పక్షంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పోషణపక్షం ఏప్రిల్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. 15 రోజుల పాటు నిర్వహించే క్రమంలో షెడ్యూల్ ప్రకారం రోజువారీగా కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోషణ పక్షం 2025పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పోషణ్ పక్షం గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంపూర్ణ పోషకాహారం అందించే దిశగా ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. పోషణ్ సాంకేతికత సంప్రదాయాల సమ్మేళనంతో పిల్లలు మహిళలకు ఆరోగ్యకరమైన, పోషకాహారాన్ని అందించే లక్ష్యంతో పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకుండా చేసి, సరైన పోషణతో ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. అంగన్వాడీ సూపర్ వైజర్లు ప్రతి ఇంటింటికి తిరిగి సామ్-మామ్ పిల్లలను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందేలా చూడడంతో పాటు తల్లిపాలు, న్యూట్రిషన్ ఫుడ్, ఓ.ఎస్.ఐపై అవగాహన కల్పించాలన్నారు. ఆదిలాబాద్ జిల్లాను అనీమియా ముక్తగా తీర్చి దిద్దేలా జిల్లాలోని ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో అనిమియా పరీక్షలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించేలా యోగా, వ్యాయామం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారిణి మిల్కా, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, సంబంధిత అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగోబాకు జలాభిషేకం



**ఇంద్రవెల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

చైత్రమాసాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా దేవతకు జలాభిషేకం చేశారు. కేస్లాపూర్ గ్రామానికి చెందిన ఏడుగురు యువతులు పవిత్రమైన కోనేరు నీటిని తీసుకెళ్లి నాగోబాకు జలాభిషేకం చేశారు. చైత్రమాసంలో నిర్వహించే గావాత్ (పోచ్చమ్మ) తల్లిపూజలకు ముందు ఐదురోజుల పాటు జలాభిషేకం చేయడం ఆనవాయితీగా వస్తోందని గ్రామ పటేల్ మెస్రం వెంకట్రావ్ తెలిపారు. ఈ నెల 13 వరకు అభిషేకం అనంతరం గ్రామంలో గాపాత్ పూజలు నిర్వహిస్తామన్నారు.

# బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బాలశక్తి కార్యక్రమం అమలు తీరుపై విద్య, వైద్య, సంక్షేమ శాఖల అధికారులతో ఆమె జూమ్ కాల్ మాధ్యమం ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలశక్తి కార్యక్రమాన్నీ పక్కాగా అమలు చేయాలనీ ఆదేశించారు. విద్యార్థులందరికీ దశలవారీగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ సమగ్ర ఆరోగ్య కార్డులను తయారు చేయాలని సూచించారు. వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య స్థితిగతుల వివరాలు, అవసరమైన ప్రత్యేక పోషక ఆహారం, మందులను వారి పోషకులకు అందజేయాలని ఆదేశించారు. విద్య, వైద్యం, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా క్విజ్ పోటీలను నిర్వహించాలన్నారు. వేసవి సెలవులలో విద్యార్థులకు జీవితంలో ఉపయోగపడే పలు కోర్సులను నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని, ప్రత్యేక వేసవి శిబిరాలను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, విద్యశాఖ అధికారులు సలోమి కరుణ, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.





## బాసర ట్రిపుల్ ఐటీలో 41 మంది

# అధ్యాపకుల రాజీనామా

**ముథోల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

జీవో 21పై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ బాసర ఆర్జీయూకేటీలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు అదనపు బాధ్యతలు స్వీకరించలేమంటూ విధులకు రాజీనామా చేశారు. ఆర్జీ యూకేటీ వీసీ గోవర్ధను బుధవారం మూకుమ్మడిగా రాజీనామా లేఖ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా టీచింగ్తో పాటు పరిపాలన బాధ్యతలు నిర్వర్తిస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమవంతు కృషి చేసినప్పటికీ తమ సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు క్రమబద్ధీకరణకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని విన్నవించినా ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. అందుకే రాజీనామా లేఖ అందించినట్లు చెప్పారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా
సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్చార్జీలు,
మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# ఆర్జీయూకేటీకి ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ సెంటర్

## రూ.15 లక్షల చెక్కు అందించిన గవర్నర్ జిష్ణుదేవ్

**ముథోల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

బాసర ఆర్జీయూకేటీలో ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు గవర్నర్ జిష్ణుదేవ్ బుధవారం ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ.గోవర్ధన్కు రాజ్ భవన్లో రూ.15లక్షల చెక్కును అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రగతి అవకాశాలను వినియోగించుకునేలా వినూత్న పారిశ్రామిక ఆలోచనల ఏర్పాటే లక్ష్యంగా ఈ సెంటర్ పని చేయనుంది. తదనుగుణంగా గవర్నర్ జిష్ణుదేవ్ ఆర్జీయూకేటీలో ఇటీవల జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలు, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళిక, వివిధ సంస్కరణలను ప్రశంసించారు. ఈ సందర్భంగా వీసీ గోవర్ధన్ గవర్నర్ జిష్ణుదేవ్కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.



# ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆర్థిక సాయం

**ఖానాపూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

పెంబి మండలం మందపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. మందపల్లి గ్రామానికి చెందిన పల్లికొండ గంగాధర్ ఇటీవల మరణించగా, ఆయన భార్య పల్లికొండ స్వప్న ఇద్దరూ కూతుర్ల పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం తన వెడ్మ ఫౌండేషన్ తరపున ఆ కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందించారు.

